నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవ తెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సేవరేజ్, మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం నూతన పైప్ లైన్ ఏర్పాట్ల పనులు పూర్తి చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ జలమండలి ఎం.డి. దాన కిషోర్‌ను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ డివిజన్‌లోని పెండింగ్‌లో ఉన్న కలుషిత మంచి నీటి సరఫరా సమస్య, నూతన పైప్ లైన్ నిర్మాణం లాంటి అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించాలని కోరారు.

ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ - కూకట్ పల్లి

ఎమ్మెల్యేగా గెలిపొందిన గడ్డం ప్రసాద్‌ను పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ తనకు సోదర సామానులని, మిత్రుడితో చాలా పాత పరిచయమన్నారు. ఆయన వికారాబాద్ శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపడుతుండడంతో మరింత సంతోషకరంగా ఉందని తెలిపారు. స్పీకర్ గా ఎన్నికవుతున్న సందర్భంగా ముందస్తు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

'అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి'

తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలోని అంగన్ వాడీ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కోరింది. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ కుమారి, కోశాధికారి ప్యారీ జాన్, నేతలు సుచిత్ర, రమ, ధనలక్ష్మి, ఐలమ్మ, ప్రేమలత కలిసి మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసి సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ కోశాధికారి ప్యారీ జాన్ మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడ అంగన్ వాడీ సెంటర్లలో 40 మంది పిల్లలకు, గర్భవతులకు పౌష్టికాహారం, ఇమినైజేషన్ ఆదర్శవంతంగా నిర్వహిస్తున్న ప్యారీ జాన్‌ను మంత్రి సీతక్క అభినందించి, శాలువాతో సత్కరించారు. ప్యారీ జాన్ సేవలను ప్రభుత్వం గుర్తించిందని, ప్రభుత్వం తరపున అభినందనలు తెలుపుతూ రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నీతి, నిజాయితీ, నిస్వార్థంగా మహిళలు, బాలల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని పని చేయాలని ఆమె అంగన్ వాడీ ఉద్యోగ, కార్మికులను కోరారు.

త్రై కమిషనరేట్లలో సీపీల బదిలీ

- హైదరాబాద్ సీపీగా కే.శ్రీనివాస్
- రాచకొండ సీపీగా సుధీర్‌బాబు
- సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి







నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ త్రై కమిషనరేట్ల పోలీస్ కమిషనర్లు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని నియమించింది. సైబరాబాద్ సీపీగా అవినాష్ మంహంతి, రాచకొండ సీపీగా సుధీర్‌బాబు నియమిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సీపీగా పనిచేసిన సందీప్ శాండిల్యను నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా బదిలీచేశారు. రాచకొండ, సైబరాబాద్ సీపీలు స్టీఫెన్ రవీంద్ర, దేవేంద్రసింగ్ చౌహాన్‌లను డీజీపీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ వన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్1 రాష్ట్ర కమిటీ కోఠిలోని రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ వన్ యూనియన్‌ను బీఆర్‌టీయు అనుబంధాన్ని తొలగించి స్వతంత్ర యూనియన్‌గా ఉండాలని తీర్మానించారు. సమావేశంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మిగిలిన ఉద్యోగుల అందరి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే యూనియన్‌కు రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ అందుబాటు లో ఉండి ప్రభుత్వానికి ఉద్యోగులకు హెచ్1 యూనియన్‌కు అండగా ఉంటానన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయి రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులు పది సంవత్సరాల నుండి అనుభవించిన బాధలకు విముక్తి కలిగిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు, ప్రజలకు అందరి సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జనరల్ సెక్రటరీ ఎం సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, చీఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజశేఖర్, సుజాత రాథోడ్, ఆఫ్తాబ్ అహ్మద్ ఖాన్, శ్రీని వాస్ కర్ల, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన డీఎంఅండ్‌హెచ్ఓ రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజ్‌భవన్‌లోని దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం మేడ్చ ల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-అంబర్‌పేట

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి కూన అంజయ్య కోశాధికారి ఆకుల రమేష్ అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షులు తిరుపతి గుప్తా జిల్లా హరిబాబు, శరణ్య బొడ్డు వెంకటేశం, నంగునూరు రమేష్, నేతి శ్రీనివాస్, అంజయ్య వెంకటేష్, లోకేష్, ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఎస్ఐ సతీష్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి'



దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

చింతపల్లి మండలం, పోలేపల్లి రాంనగర్ గ్రామ పంచాయతీ పాలెం తండాకు చెందిన సూర్య నాయక్ అనే గిరిజనున్ని ఒక సీవిల్ వివాదంలో ఎస్ఐ సతీష్ రెడ్డి తన పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకుని, అధికారం ఉందని అహంకారంతో విచక్షణ రహితంగా సూర్యనాయక్‌ను కొట్టడంతో స్పృహ కోల్పోయిన ఆ వ్యక్తిని పోలీస్ వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని, ఆ వ్యక్తి హత్యకు ఎస్ఐ సతీష్ రెడ్డినే కారణమని ఆయనపై మర్డర్ కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ మంగళవారం మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ సతీష్ రెడ్డిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అతన్ని తన సర్వీస్ నుంచి తొలగించాలని, ఐపీసీ సెక్షన్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట:

నృత్య మాల సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయం..





నవతెలంగాణ-సుల్తాన్ బజార్

యువ ఔత్సాహిక కళాకారులకు భారతీయ శాస్త్రీయ సంగీత సాంప్రదాయాలో నృత్యమాల సంస్థ శిక్షణ ఇస్తుంది. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికపై నృత్యో ఉపాసన శీర్షికతో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జి వసుంధర, నృత్య గురువులు డాక్టర్ వనజ ఉదయ్, డాక్టరు పసుమర్తి శేషబాబులు పాల్గొని నృత్యమాల సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.

అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

రాష్ట్ర గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ మాజీ మెంబర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

కార్తీకమాస చివరి అమావాస్య పర్వదినాన భోలక్ పూర్‌లోని దేవుని తోటలోని భవాని శంకర్ దేవాలయంలో మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని భవిష్యత్తులో వారి సేవలు తెలంగాణ ప్రజలకందించాలని మహిళా అభిమానులు అభిషేకం జరిపించారు. రాష్ట్ర గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ మాజీ మెంబర్‌పులిగారి గోవర్ధన్ రెడ్డి

ఘనంగా గోపీనాథ్ ముండే జయంతి వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట:

మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గోపీనాథ్ ముండే జయంతి సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గం అంబర్‌పేట వంజరి సంఘం ఆధ్వర్యంలో గోపీనాథ్ ముండే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబర్‌పేట వంజరి సంఘం అధ్యక్షులు లవంగా ఆంజనేయులు ఆధ్వర్యంలో సాల్వేరు చిత్త రావు, కాలేరు నాగరాజ్, డౌరీ గంగరాజు, వారే బాలకృష్ణ, కొండేరి సాయి కుమార్, రాజు, ఎదిగని అశోక్ ఎం కె రాజు, పోట్నాక్ నాగరాజు, అంద మహేష్, బండి మధు సూదన్, అంద ద్వారక, భవనక కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్‌టీసీ బస్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఆనందాన్నిచ్చిందని టీచర్ వాణి సక్కుబాయి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద మహిళలకు సంతోషం కలిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేసీఆర్‌ని పరామర్శించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి ఆపరేషన్ చేయించుకుని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ని పరామర్శించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అవినీతిలో మునిగిపోయిన కాంగ్రెస్

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు




నవతెలంగాణ-అంబర్‌పేట:

దేశంలో కాంగ్రెస్ పార్టీ అవినీతిలో మునిగిపోయిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు విమర్శించారు. జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు బీరువాలో రూ.350 కోట్లు వెలుగులోకి వచ్చిన దానికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో కోరంటీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ అవినీతి, కుంభకోణాలతో దేశ సంపదను కాంగ్రెస్ ధ్వంసం చేసిందని గౌతమ్ రావు ఘాటుగా విమర్శించారు. దేశ చరిత్రలో కాంగ్రెస్ నీచమైన పార్టీ అని, అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే దేశంలో ఆ పార్టీకి నామరూపాలు లేకుండా పోతాయని గౌతమ్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నాయకులు వినోద్ యాదవ్, చిట్టిశ్రీధర్, రమేష్ యాదవ్, ప్రవీణ్, సునీల్, శిరీష, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

నాంపల్లి సర్కిల్ పౌరసరఫరాల సహాయ అధికారి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రేషన్ దుకాణ ద్వారా ప్రజలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని నాంపల్లి సర్కిల్ సహాయ పౌర సరఫరాల అధికారి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. మంగళవారం నాంపల్లిలోని పౌరసరఫరాల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అంత్యోదయ కార్డు ద్వారా 35 కిలోలు బియ్యం, అన్నపూర్ణ కార్డు దారులకు 10 కిలోల బియ్యం, తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లి సర్కిల్ పరిధిలో 39 వేల కార్డులు ఉన్నాయన్నారు. 53 రేషన్ దుకాణాల ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుదారులు రేషన్ దుకాణానికి వెళ్లి ఈపాస్ యంత్రంలో వేలిముద్రలు వేసి కేవైసీ నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు తమ సర్కిల్ పరిధిలో 60 శాతం కేవైసీ పూర్తి చేసినట్లు చెప్పారు. తమ సర్కిల్ పరిధిలో 24 పెట్రోల్ బంక్ లు ఉన్నట్టు చెప్పారు. వాటిని ప్రతి నెల తనిఖీ నిర్వ హిస్తున్నామని తెలిపారు. నూతన ప్రభుత్వం తీసుకు వచ్చే మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 కే గ్యాస్ సిలిండర్ అనే పథకంకు కేవైసీ గ్యాస్ ఏజెన్సీ వారే చేస్తారని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చేందవద్దని సూచించారు.

మంత్రి సీతక్కను కలిసిన టీఎస్ఈఈయూ నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (327) నేతలు మంగళవారం పంచాయతీరాజ్- గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీత్యకని కలిశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆమె ఛాంబర్‌లో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్, ఎన్పీడీసీఎల్ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రమేష్, ములుగు జిల్లా అధ్యక్షులు రాంచందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సదయ్యలు మంత్రిని కలిసి పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసిన టీఎస్ఈఈయూ నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (327) ఐఎన్‌టీయూసీ నేతలు మంగళవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర సీనియర్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.ప్రభాకర్ కలిసి పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఎస్-ఎస్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి కె.భూపాల్‌రెడ్డి, మెట్రో సిటీ 327 చైర్మెన్ గోపాల కృష్ణ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సీతారాం గోపాల్, రాష్ట్ర నాయకులు సికింద్రాబాద్ ప్రధాన కార్యదర్శి, టీఎస్ఎస్పీడీసీఎల్ కంపెనీ ట్రెజరర్ కె.శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షులు పి.రమేష్, కంపెనీ నాయకులు అభిలాష్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలు, ఐటీ ప్రాధాన్యతా అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆర్టిజన్ కార్మికుల సమస్యలు చేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాటి పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | డిసెంబర్ 13 2023 | www.navatelangana.com

కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ కలిసి పరామ ర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు మాట్లా డుతు, కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని, త్వరలోనే కొలుకొని ఆరోగ్యంగా తిరిగి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యరావు విజయ్, నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు సంతోష్, సంజీవ్, ప్రదీప్, అప్పుఖాన్, డివిజన్ నాయ కులు విజయ్ కుమార్ నజీర్,రామకృష్ణ, జావీద్, మధు యాదవ్ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టీఎన్జీవోస్ యూనియన్ నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేష్, సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రామనేని శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని(ముజీబ్), రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌తో కలిసి మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబోకే అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో టీఎన్జీవోస్ యూనియన్ నూతన ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తుందని వారు తెలియజేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తీరుస్తా : ఎమ్మెల్యే తలసాని



- తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు స్థానికులు

తెలంగాణ-బేగంపేట్

ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని సనత్ నగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్ ఎమ్మెల్యేగా మూడోసారి భారీ మెజార్టీతో గెలు పొందిన సందర్భంగా మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో పలువురు స్థానికులు అయనను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఎస్ఈ వెంకటదాసురెడ్డి, డీఈ గంగాధర్, అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో రేణుకా నగర్‌కు చెందిన కమిటీ ప్రతినిధులు లాహెూర్ సింగ్, యాదగిరి, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, మల్లేష్, సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలనుబాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని లోధాఅపార్ట్‌మెంట్‌కు చెందిన పారిశ్రామికవేత్త సుషీల్ గేజాని, అమీర్ పేట మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రాజ్‌పురో హిత్, గణేష్ టెంపుల్ మాజీ చైర్మన్ జయారాజ్,బన్సీలాల్‌పేటకు చెందిన బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

కేర్ ఫర్ ఎల్డర్లీ కార్యక్రమానికి శ్రీకారం

- చైర్మెన్ డా.ఆజాద్ మూపెన్



నవతెలంగాణ-బంజారా హిల్స్

వృద్దుల సంరక్షణ (కేర్ ఫర్ ఎల్డర్లీ) అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆస్టర్ డీఎం హెల్త్ కేర్ గ్రూపు వ్యవస్థాపక చైర్మన్ డా.ఆజాద్ మూపెన్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లా డుతూ ఆస్టర్ డీఏహెల్త్ కేర్ ను భారతదేశంతో పాటు బంగ్లాదేశ్, టాంజానీయ, సిరియా, మొరాకో దేశాలలో నుండి ఏడు అత్యా ధునిక మొబైల్ క్లినిక్ల ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. తమ కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబిలిటీ విభాగమైన ఆస్టర్ వాలంటీర్స్ ద్వారా నిర్వ హించే ఈ కార్యక్ర మాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్టర్ డియం హెల్త్ కేర్ ఆస్పత్రిలో (హైదరాబాదులో ఆస్టర్ ప్రైమ్ హాస్పి టల్)ల ద్వారా మొత్తంగా 10 వృద్ద శరణాలయాలను దత్త తకు తీసుకోనున్నట్లు ప్రకటిస్తూ సుమారు దేశ వ్యాప్తంగా వెయి మంది వృద్దుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు, ఈ నిర్ణయానికి అనుగుణంగా త్వరలోనే దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్టర్ డీఎం హెల్త్ కేర్‌కు చెందిన హాస్పిటల్స్ ఈ వృద్ధాశ్రమాలను గుర్తించి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. 1987లో మొట్ట మొదటి క్లినిక్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకూ ఆస్టర్ హెల్త్ కేర్ గ్రూపు సమాజానికి తిరిగి ఇవ్వాలని పెట్టుకొన్న నియమానికి అనుగుణంగా పని చేస్తుందని చెప్పారు. త్వరలోనే భారత దేశంలోని తమ నెట్ వర్క్ ఆస్పత్రి ద్వారా వృద్ధాశ్రమాలను ఎంపిక చేస్తామని, కనీసం 1000 మంది వృద్దులకు ఈ సంవ త్సరం నుండే ఆరోగ్య సంరక్షణ అమలు చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. కేరళలోని కాసర్ గోడ్, మహారాష్ట్రలో కొల్హాపూర్‌లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలి పారు.ఈ ఆస్టర్ డీఎం హెల్త్ కేర్‌దేశహితం, దేశ ప్రజల హితం కోసం నిరంతరాయంగా పని చేస్తుందని వివరించారు.

స్పోర్ట్స్ పై అవగాహన ఉన్న వారికే క్రీడా శాఖ మంత్రి పదవి ఇవ్వాలి

శాగంటి రాజేష్



నవతెలంగాణ-ఓయూ:

క్రీడల పట్ల అవగాహన ఉన్న వారికే క్రీడ శాఖ మంత్రి పదవి ఇవ్వలని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ శాగంటి రాజేష్ అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఎస్-ఎస్ఎఫ్ ఓయూ ప్రెసిడెంట్ గణేష్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాగంటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్పోర్ట్స్‌పై అవగాహన ఉండి స్పోర్ట్స్ ను డెవలప్ చేసే వారికి మంత్రి పదవులు ఇచ్చి క్రీడా కారులకు న్యాయం చేయాలన్నారు. గత కాలంలో డిస్టిక్ మీట్ స్టేట్ మీట్ నేషనల్ మీట్ అనేది చూసేవాళ్ళమని, కానీ ఈ గత పది సంవత్సరాల నుండి అలాంటివి లేకుండా కనుమరుగైపో యాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అసోసియేషన్లు అన్ని ఒకరిపై ఒకరు కేసు లు వేసుకొని సరేనా కిడాకారులకు అన్యాయం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్క అసోసియేషన్ సవరించి కొత్త అసోసియేషన్ ఏర్పాటు చేయాలని, సాట్స్‌చైర్మెన్ క్రీడాకారులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్. సాలికంటి వినోద్ స్టేట్ జనరల్ సెక్రటరీ మట్టపెల్లి సతీష్ గౌడ్ ,సురేష్. మనస్విని. రవి కిరణ్. ప్రసాద్. ఆచూతు పాల్గొన్నారు.

ఓయూలో బారీకేడ్లను, ముండ్ల కంచెలను తొలగించాలి



- 48 గంటల్లో తొలగించకపోతే మేమే తొలగిస్తాం
- ఓయూ వీసీకి విద్యార్థులు హెచ్చరిక

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ దగ్గర పెట్టిన బారీకేడ్లను, ముండ్ల కంచెలను తొలగించి ఓయులో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఓయూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఓయూ వీసీ రవీందర్‌కి అల్టిమేటామ్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు నెల్లి సత్య, ఇరిగి లెనిన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండ దండలతో ఓయూ వీసీ ప్రొ.రవీందర్ ఓయూ అంతటా బారీకేడ్లను ముండ్ల కంచెలను పెట్టి విద్యార్థులను కలవ కుండా, విద్యార్థుల సమస్యలను లెక్కచేయకుండా నియం తృత్వంగా వ్యవ హరించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓయూలో పెట్టిన భారీ కేడ్లను, తొలగించి విద్యా ర్థు లను కలిసి వాళ్ల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తు న విద్యార్థులను కలుపుకొని ఓయూ పరిపాలన భవనాన్ని ముట్టడించి బారికేడ్లను ముండ్లకంచెలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీసర్చ్ స్కాలర్స్ సందీప్, కిరణ్ పీజీ విద్యార్థులు మధుమతి, శశివర్ధన్, విన య్, ఉపేందర్, సురేష్, హుస్సేన్, అబ్దుల్,విన్ని, గణపతి, కార్తిక్ శ్రీధర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆలయాలలో పూజలు, అన్నదాన కార్యక్రమాలు



- పాల్గొన్న బోయినపల్లి రిటైల్ మార్కెట్ చైర్మెన్ సత్యనారాయణ

నవతెలంగాణ-కంటోన్మెంట్

అమావాస్య పురస్కరించుకొని మంగళవారం బోయినపల్లి రిటైల్ మార్కెట్ చైర్మెన్ మొక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి యజ్ఞం వంటి కార్యక్రమాలు చేశారు. అనంతరం అయ్యప్పస్వామికి పూజలు చేసి అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మక్కాలో ట్రాఫిక్ పోలీసులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమావాస్య పరిష్కరించుకుని మంగళవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జం పన్న ప్రతాప్ న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవినల్ల పోచమ్మ ఆలయం జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతాప్ ఆలయాలకు ముఖ్య అతిధిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, అజిత్, నర్సింహా, జహంగీర్ మారుతీగౌడ్, చిన్నతోకట్ట ఆలయం వద్ద జాజులవిట్టల్‌రావు, విజయలక్ష్మి, సాయి, క్రాంతిలు, జయనగర్ చౌరస్తాలో నల్ల పోచమ్మ ఆలయం వద్ద రామ్‌గౌడ్, జంపన రవి, టీంకుగౌడ్, శశిధర్ గౌడ్ కమిటీ సభ్యులు తదితరవులు పాల్గొన్నారు.

బీరప్ప దేవాలయంలో పూజలు

- పాల్గొన్న ఎమ్మెల్యే లాస్య నందిత

అమావాస్య పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్యనందిత బీరప్ప దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఎమ్మెల్యేల పాటు సీనియర్ సీనియర్ నాయకురాలు నివేదిత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నగేష్, బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ టిఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూడురోజుల చేనేత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన రష్మిఠాకుర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్‌లోని వస్త్రాలు మగువల మనసుదోచుకొనేలా ఉన్నాయని, నాణ్యమైన చీరలకు చిరునామాగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ అని మిస్ ఏషియా ఇంటర్నేషనల్, నటి రష్మి ఠాకుర్ పేర్కొన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో మంగళవారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట చేనేత ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ష్మి ఠాకుర్ సందర్శించారు. ఎగ్జిబిషన్‌లోని చీరలను చూసి చేనేతకళా కారుల ప్రతిభను ప్రశం శించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 70 స్టాల్స్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు తెలిపారు. చెందేరి, జార్ఖండ్, ఇక్కత్, పోచంపల్లి, నానాయత్‌పేట్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 14వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందు బాటులో ఉంటుందని తెలిపారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



- నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు శ్రీమోతె శోభన్‌రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యా లయంలో జీహెచ్ఎంసీ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సం దర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న పల్లు అభివృద్ధి కార్యక్రమాలను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు స్టోమ్ వాటర్ బాక్స్ డ్రెయిన్ పనులు, సీసీ రోడ్డు, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, స్విమ్మింగ్ పూల్ తదితర పనులను నాణ్యతతో త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ ఆశాలత, డిప్యూటీ ఇంజనీర్ సువర్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్ పాల్గొన్నారు.

అదేనగర్ మెమోరియల్ పాఠశాలలో వసతులు కరువు



వసతెలంగాణ-బేగంపేట

రామ్ గోపాల్‌పేట్ డివిజన్‌లోని అదేనగర్ మెమోరియల్ పాఠశాలలో సరైన వసతులు లేవని మాజీమంత్రి మర్రిశశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగిపోయిన చెట్లు పాఠశాల స్థితిగతులు పరిశీ లించి సరైన సదుపాయాలు లేవన్నారు. రామ్ గోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పాఠశాల అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఓయూ వీసీ రాజీనామా చేయాలి



- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా
- నిరుద్యోగ జేఏసి అధికార ప్రతినిధి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ.రవీందర్ రాజీనామా చేయాలని బోనాల నాగేష్, యంయస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పల్లేర్ల సుధాకర్ కోరారు. అనంతరం మంగళవారం ఓయూలో ఆందోళన చేపట్టారు. విద్యార్థులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని, ఓయూకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో, ప్రయివేట్ లీజుల పేరుతో వచ్చిన ప్రతి పైసాపై ఒక శ్వేత పత్రం విడు దల చేయాలన్నారు. వీసీ రాజీనామా చేయాలని ఈ విషయంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రవీందర్‌కుమార్ చేసిన అన్యాయాలు, అక్రమాలపై సిటింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ స్టూడెంట్ వింగ్ శివారెడ్డి,యంఎస్‌యు ఓయూ ప్రెసిడెంట్ శాంతికుమార్, గడ్డం ప్రవీణ్, డప్పుగోపీ, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

ఓయు వీసీని కలిసిన విదేశీ ప్రతినిధులు




నవతెలంగాణ-ఓయూ

తుర్కుమెనిస్తాన్ ఎంబసీ ప్రతి నిధి బృందం ఉస్మా నియా విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. తుర్కుమెనిస్తాన్ కాన్సుల్ సెక్రటరీ షాహ్యూహమ్మత్ ముహమ్మదేవ్, రాయబార కార్యాలయ ఛాన్సరీ హెడ్ మెయిలిస్ బాషిమోవ్ నేతృత్వంలోని బృందం ఓయూ వీసీ ప్రొ. రవిందర్, రిజిస్ట్రార్ ప్రొ.పి .లక్ష్మీనారాయణ, విదేశీ విద్యార్థుల వ్యవహా రాల డైరెక్టర్ ప్రొ.ఎల్. శివరామకృష్ణ, అదనపు డైరె క్టర్ ప్రొ. సరితారెడ్డి, డాక్టర్ టివిఎస్ లక్ష్మి, ఫర్హీన్‌ల బృందంతో భేటీ ఆ య్యారు. ఈ సందర్భంగా ఓయూలో విదేశీ విద్యార్థులకు అందు బాటులో ఉన్న మౌలిక వసతులను ఈ సందర్భంగా వీసీ రవిందర్ వివరించారు. ప్రస్తుత విద్యా సం వత్సరానికి గాను యూజీలో విద్యను అభ్యసించటానికి పద్దె నిమిది మంది, పీజీలో ఇద్దరు తుర్కుమె నిస్తాన్ విద్యార్థులు ఓయూలో విద్యాభ్యాసం చేస్తున్నా రని ఆచార్య శివరామ కృష్ణ వివరించారు. వివిధ దేశాలకు చెందిన మరో 50 మంది విద్యార్థులు ఓయూ పరిధిలో చదువుకుంటున్నారని వెల్లడించారు. విదేశీ విద్యార్థులకు సంబంధించిన విద్యా సంబంధిత అవకాశాలు, వసతులపై ఈ సందర్భంగా ఆయన వివరణ ఇచ్చారు. అనంతరం తుర్కుమెనిస్థాన్ విద్యా ర్థులు, ఓయూలోని ఎంబసీ సభ్యులు, అడ్మినిస్ట్రేషన్ సభ్యుల మధ్య పరస్పర చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-ఓయూ



టీ ఎ స్ పీ ఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామా సంతోష కరమని, కానీ అతనిపై పూర్తిగా విచారణ జరిపించిన తర్వాతనే రాజీనామాను ఆమోదించాలని రిసర్చ్ స్కాలర్ తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మెన్ కాంపాటి వెంకట్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ విద్యార్థుల చావుకు కారణమైన టీఎస్పీ ఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి బ్యాంక్ అకౌంట్ లావా దేవీలపై విచారణ చేపట్టిన తర్వాతనే రాజీనామా లేఖను ఆమో దించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. టీఎస్పీఎస్సీ లీకేజీపై కఠిన మైన చర్యలు తీసుకొని వాస్తవాలు రుజు వైతే చర్లపల్లి జైలుకు పంపాలని నిరు ద్యోగి విద్యార్థుల తరపున కోరు కుంటున్నట్లు తెలిపారు. టీఎస్పీ ఎస్సీ సభ్యులను కూడా విచారించాలని అవసరమైతే వారిపై కూడా తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, రఘు, నాగరాజు, నగేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
3
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

మంత్రి సీతక్కను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి, ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్కను (ధనుసరి అనసూయ) మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్ష లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బూడిద శ్రవణ్‌కుమార్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ పోలపాక అంజయ్య, పోలేగౌని శ్రవణ్‌కుమార్‌గౌడ్, ఇంజ మల్లేష్, అహ్మద్ ఝూన్సీ, తదితరులున్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మీ అభిమానం ఎల్లవేళలా ఇలాగే ఉండాలని బండారి కోరారు.

18న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- శీతాకాల విడిదికి రానున్న ద్రౌపది ముర్ము
- జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- శీతాకాల విడిది ఏర్పాట్లపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం ఈనెల 18వ తేదీన హైదరాబాద్ రానున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో డీసీపీ శబరీష్ , అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్‌పోర్టుకు ముందుగా చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బొల్లారం వెళ్తారని అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని, తిరిగి వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్, శ్యామ్ ప్రకాశ్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి శానిటేషన్ కిట్స్ అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ కుషాయిగూడ వార్డు కార్యాలయంలో, పెద్ద చర్లపల్లి బస్‌స్టాప్ వద్ద శానిటేషన్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం కోసం 11 రకాల వస్తువులతో అందజేసిన కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు నరేష్ కుమార్, రాజ్ కుమార్, లక్ష్మీ, జవాన్ రాజన్, డివిజన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్యూరిఫై ప్లాంటు ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

పజ్జూరి మణిపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన భార్య మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్‌రెడ్డి, కూతురు కాశ్యపిరెడ్డిలు లయన్స్ క్లబ్ స్ఫూర్తి గ్రూప్ సభ్యులతో కలిసి మంగళవారం కొమురవెల్లి పరిధిలోని వేచరిని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మణిపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.75వేలతో ఆర్వో వాటర్ ప్యూరిఫై ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్, జెడ్పీటీసీలు హాజరై మణిపాల్‌రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం కమలానగర్ స్ఫూర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మల్క రమాదేవి మాట్లాడుతూ..సేవా దృక్పథంతో కమలానగర్ స్ఫూర్తి లయన్స్ క్లబ్‌ను ప్రారంభించి ఎంతో సేవ చేసిన మణిపాల్‌రెడ్డి చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమని అన్నారు. వారి లేని లోటు తీర్చ లేకపోయినా వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలానగర్ స్ఫూర్తి ప్రెసిడెంట్ మాల్క రమాదేవి, సభ్యులు పద్మజ, యశోద, సుధాకర్ రెడ్డి, వుచ్చిడి దేవేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సింగం రాజు, సురేందర్ పేంచాల, గోవర్ధన్, కుందన్‌పల్లి నరసింహ, బాల నరసింహ, మూలవర్తి శ్రీనివాస్, రఫిక్, సర్పంచ్ దుర్గయ్య, ఎంపీటీసీ లక్ష్మీనర్సయ్య, హెచ్ఎం నరేందర్ తదితరులు ఉన్నారు.

మంత్రి నాగేశ్వర్‌రావును కలిసిన అంజిరెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వర్‌రావును ఘట్‌కేసర్ మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. మేడ్చల్ జిల్లాలో పొలాలు, తోటలను సందర్శిస్తామని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సంఘ్ అధ్యక్షులు రాజేందంరెడ్డి, సభ్యులు సురేందర్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, శ్రీనివాస రాజు, సొసైటీ మాజీ వార్డు సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలపై హింసను అరికట్టాలి



మహిళా సాధికారత బృందం సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త ప్రియాంక, జెండర్ స్పెషలిస్ట్ వాసవి, సవిత ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ శ్రావణి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం కొల్తూరు గ్రామంలోని బాలికల పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బాలికలకు హక్కుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు.

ఈ సందర్భంగా బాలికల కు మెన్స్ట్రువల్ హైజీనిక్, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, హెల్ప్‌లైన్ నెంబర్ 100, 181, 1098, 14567పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి అతిథిగా కొల్తూరు సర్పంచ్ నల్ల శిల్ప హాజరు కాగా, మహిళా సాధికారత బృందం సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుదాస్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక యువకులు నిస్సార్ అహ్మద్ ఘోరి, బొడ్డు శీను, సుధాకర్, జాన్, విజయ్, కాళీ, మల్లేష్, భషీర్, రఘు, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహ్మాను కలిసిన డీఎంఅండ్‌హెచ్ఓ రామ్‌కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజ్‌భవన్‌లోని దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను మంగళవారం కూకట్ పల్లి జోన్ వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఇతర అధికారులు, తదితరలున్నారు.

సర్కారు భూమిలో కట్టడాలు సహించరాని నేరం

- కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి



నవతెలంగాణ-జవహర్‌నగర్

సర్కారు భూమిలో అక్రమ కట్టడాలు సహించరాని నేరమని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో ఎన్నికల కోడ్‌ను ఆసరాగా చేసుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను తహశీల్దార్ మతీన్ ఆదేశాల మేరకు కూల్చేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌లో పూర్తిగా ప్రభుత్వ భూములే ఉన్నాయని, కబ్జాదారులు పేపర్‌పై లేవుట్లు వేస్తూ అమాయక ప్రజలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని, ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బండారికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యేగా 50 వేల మెజార్టీతో గెలుపొందిన బండారి లక్ష్మారెడ్డిని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్‌శేఖర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫోటోను జ్ఞాపకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి జన్ శేఖర్, సాయికుమార్, సాయి, దేవ్, సాహితీ, తదితరులు పాల్గొన్నారు.

కుంటలో పడి బర్రెల కాపరి మృతి

నవతెలంగాణ-శామీర్‌పేట

ఓ మహిళ బర్రెలు మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శామీర్‌పేట్ మండలం బొమ్మరాసిపేట గ్రామానికి చెందిన మొలుగు కవిత (30) తన తల్లి కళమ్మతో కలిసి ఈ నెల11న బర్రెలను మేపడానికి వెళ్లారు. బర్రెలకు నీళ్లు తాపెందుకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో బొమ్మరాసిపేట గ్రామంలోని అబ్బన్నకుంట వద్దకు వెళ్లారు.

ప్రమాదవశాత్తు కవిత, ఆమె తల్లి కళమ్మలు అబ్బన్నకుంటలో పడిపోయా రు. కళమ్మ భర్త తన అల్లుడి సహాయంతో కుంటలో నుంచి తన భార్యను కాపాడాడు. కవిత నీటిలో మునిగిపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు మంగళవారం కవిత మృతదేహాన్ని వెలికి తీశారు. కవిత తండ్రి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడలతో మంచి ఆరోగ్యం పెంపొందుతుంది



నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శరీరక ధృఢత్వం ఏర్పడి మంచి ఆరోగ్యం పెంపొందుతుందని ఘట్కేసర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతాప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌సీ నగర్ విద్యార్థి, యువజన సంఘాలకు, క్రికెట్ క్రీడాకారులకు రూ.25వేలు విలువ చేసే రెండు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ ఎం. వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, వెంకటనారాయణ, జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లేష్, నర్సింహరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, వినయ్, సాయిరాం, డీజీ నాయక్, యువజన నాయకులు,కాంగ్రెసు నేతలు ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు అదృశ్యం





నవతెలంగాణ-జవహర్‌నగర్

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూర్ రాజీవ్ గృహకల్పలో నందిని కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటుంది. నందిని (28) ఈ నెల 8న ట్యూషన్ చెప్పడానికని ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు.

దమ్మాయిగూడలో లక్ష్మి..

దమ్మాయిగూడ న్యూ భవానీ నగర్‌లో మానస రీక్రియేషన్ సెంటర్ నుంచి లక్ష్మి (47) మతిస్థిమితం లేని మహిళ ఈ నెల 9న బయటకు వెళ్లి అదృశ్యమైంది.

జహర్‌నగర్‌లో జోసెఫ్ అంటోని..

హర్ నగర్‌లోని బాలాజీనగర్‌కు చెందిన జోసెఫ్ అంటోని (35) ఈ నెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. వీరి ఆచూకి చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ బస్ డిపో వద్ద గల బంజారా ఫంక్షన్ హాల్‌లో ఆర్టీసీలో విధులు నిర్వహించే ఎస్సీ ఉద్యోగుల అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే అంబేద్కర్ పూలమాల కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్డులో నిర్వహించిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నదానం అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల పెన్షన్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిని తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా, ఏచూరి నాగేశ్వర్ గుప్తా, కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్తా, చందా సంతోష్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఎనిశెట్టి రమేష్ గుప్తా, మిర్యాల అరుణ్ గుప్తా, రాయికంటి వేణు గుప్తా, ఉప్పల ఆంజనేయులు గుప్తా, సభ్యులు భగవాన్ గుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్తా, పెద్ది నవీన్ గుప్తా, ఉట్కూరి రమేష్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా, తలాపల్లి అశోక్ గుప్తా, నీలా కిషోర్ గుప్తా, మిర్యాల లక్ష్మీనారాయణ గుప్తా, చంద్రగిరి తరకేశ్వర్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తా, దాచా ప్రసాద్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యేను సన్మానించిన బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచిన బండారి లక్ష్మారెడ్డిని చర్లపల్లి డివిజన్ తరపున చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు ఉద్యమ నాయకులు అందరితో కలిసి సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

శ్రీ మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-కాప్రా

అమావాస్యను పురస్కరించుకొని కుషాయిగూడ శ్రీ మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కుషాయిగూడ పోచమ్మ గుడి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని మొదటిరోజు గ్రామస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ మారుతి మిత్ర మండలి ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతీ నెల అమావాస్య రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, మిత్రమండలి ప్రతినిధులు హనుమంతు, అశోక్ చారి, బాబు, వెంకట్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ యాదవ్, కుషాయిగూడ గ్రామ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణి గౌడ్, ప్రతినిధులు జనార్ధన్, గోపాల్ చారి, వేణు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను మంగళవారం 122 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మంగళవారం నాడు పరామర్శించారు. సోమాజీగూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే లాస్యనందిత ఆకాంక్షించారు. ఆమె సోదరి బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత కూడా కేసీఆర్ ను పరామర్శించారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు

- అధికారులు తప్పకుండా కాపాడే బాధ్యత తీసుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులు తప్పకుండా తీసుకోవాలని, ఈ విషయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా సహకారం ఉంటుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఎక్కడా ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు వారి విధులను సజావుగా నిర్వహించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఆర్డీవోలు, జిల్లాలోని ఆయా మండలాల తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఇతరుల స్వాధీనంలో ఉంటే వెంటనే నోటీసులు జారీ చేసి వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి.. అనే వివరాలను అడిగి తెలుసుకుని వాటిని ఎవరైనా కబ్జా చేస్తే వెంటనే పోలీసు బలగాలతో సంబంధిత ప్రదేశంలో ప్రభుత్వ భూమి అని సూచించేలా బోర్డుతో పాటు కంచె ఏర్పాటు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ముందుస్తుగా కబ్జాలో ఉన్న వారికి సమాచారం అందించడంతో పాటు పోలీసు బలగాలతో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కబ్జాలు చేసిన వారు ఇబ్బందులకు గురి చేస్తే అధికారులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ తహసీల్దార్లు, అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాకు గురైనా వాటిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులతో 15 రోజులకోసారి అన్ని విషయాలపై సమావేశాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహశీల్దార్లు, అధికారులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. సానుకూలంగా స్పందించి వారి ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తూ వారి విధులను సక్రమంగా నిర్వహించి భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రాజేష్‌కుమార్ శ్యామ్‌ప్రకాశ్, జిల్లాలోని తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మార్త రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆహ (అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్) ప్రెసిడెంట్, నిమ్స్ లైజన్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో జనవాసాల మధ్య యథేచ్ఛగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వాటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎక్సైజ్ అధికారి అనిల్ కుమార్‌కు కాంగ్రెస్ జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు వన్నీర్ గణేష్ మంగళవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రాంతంలో మూడు నాలుగు బెల్ట్ షాపులు ఉన్నాయని దీంతో అర్ధరాత్రి వరకు, ఉదయం వేకువజామున మందు బాబుల ఆగడాలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో ఘర్షణలు కూడా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తక్షణమే వాటిని తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే. నరేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, కనకయ్య, శ్రీనివాస్ చారి, అరుణ్ రెడ్డి, వేణు, పవన్ రెడ్డి, ప్రమోద్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు చేయూతనందించాలి

- హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా మానవతా దక్పథంతో దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేయూతనందించాలని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షుడు తూటే విజయ్ కుమార్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అశోక చక్ర వికలాంగుల, వితంతు, వయోవృద్ధుల, సంఘ కార్యాలయ ఆవరణలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు ఆరేపల్లి రాజేందర్‌తో కలిసి సుమారు 30 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఇటువంటి ఆదరా భిమానాలతో సేవలందిస్తున్న హెల్పింగ్ హార్ట్ సొసైటీ సభ్యులను అభినందించారు. సొసైటీ అధ్యక్షులు తుటే విజయ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో కొన్నేండ్ల నుంచి తోచినంతలో వారికి సహాయ సహకారాలు అందజేస్తూ వారిలో మనోధైర్యం నింపుతున్నామన్నారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు, పేద విద్యార్థులకు, వికలాంగులకు, సేవా కార్యక్రమాలు విస్తతం చేస్తామని తెలిపారు. ఈ ప్రోత్సాహం వల్ల దివ్యాంగులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అశోక చక్ర కళాంగుల సంఘం అధ్యక్షులు ఏసుబాబు, సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, ఎం.దేవి, పి.లక్ష్మయ్య, రాయి విగ్నేష్, సయ్యద్ సాజిద్, నాగేష్, అరుణ్, శ్రావణ్ పాల్గొన్నారు.

విభిన్న సంస్కృతుల నిలయం హైదరాబాద్



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130-సుభాష్ నగర్ డివిజన్‌లోని ఫాక్స్ సాగర్ వద్ద గల రాధాకృష్ణ దేవాలయంలో ఒడియా అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ నగరం విభిన్న సంస్కృతుల నిలయమని ఇక్కడ జీవించేవారు అందరూ తెలంగాణ వారితో సమానమన్నారు. అనంతరం ఒడియా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే సహాయ సహకారాలతో సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ రాధాకృష్ణ దేవాల యం నిర్మాణంలో సహయ, సహకారాలు అందించిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మె ల్యేను ఒడియా అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించి ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల ఉపాధికి ప్రత్యామ్నాయం ఆలోచించాలి



- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆటో డ్రైవర్ల ఉపాధి కోసం ప్రత్యామ్నాయం ఆలోచించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల తాము ఉపాధి కోల్పోయామని మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ చివరి బస్ స్టాప్ ఆటో స్టాండ్ వద్ద పలువురు ఆటో డ్రైవర్లు ఆయనతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, సకల జనులకు మేలు కలిగే విధంగా మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టారన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఉపాధి పోకుండా చూస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి గురించి ఆలోచించే వ్యక్తి అన్నారు. ఆటో డ్రైవర్లు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లకు ఉపాధి గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ మహమ్మద్ తన్వీర్,యూనియన్ నాయకులు బాలరాజు గౌడ్, బండి యాదగిరి, వడ్డే ప్రశాంత్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



- కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు వన్నీర్ గణేష్
- కుత్బుల్లాపూర్ మండల తాసిల్దార్‌కు కాంగ్రెస్ నేతల వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

---

IN THE COURT OF THE HON'BLE 17TH SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.
I.A.NO. 213 OF 2023.
IN
O.S.NO: 766 OF 2018.

Between:
1.Smt. Mudrakolla Lalitha W/o. late Sri.Mudrakolla Venkateshwar, Hindu, Aged about 40 years, Occ: Housewife, R/o. Flat No. 4 C, 4th Floor, A.V.Residency, Laxminagar, Lokyaktha Colony, Saidabad, Hyd
2.Master Mudrakolla Ujwal S/o. late Mudrakolla Venkateshwar, Hindu, aged about 9 years, Occ: Student, R/o.Flat No.4 C, 4th Floor, A.V.Residency, Laxminagar, Lokyaktha Colony, Saidabad, Hyd ......Petitioners/Plaintiffs.

And

1.Bathula Sashikala W/o.Pitchaiah, aged about 68 years, Occ: House wife,R/o.Flat NO.303,TaraMansion, H.No.1-4-69/303, Habsiguda, Hyd
2.Vattipalli Padma W/o. Srinivas, Hindu, Aged about 52 years, Occ: Housewife, R/o.Flat No.108, Lavender Towers, Serena County, Gachibowli, Hyderabad.
3.Kaveti Roopa (Died per LR's)
4.K.Balaji, S/o. Not known to the Petitioner aged about 55 years, Occ: Service, R/o.9-7-115, Kasba Bazar, Khammam.
5.K.Jayant, S/o.K.Balaji, Hindu, Aged about 25 years, Student, R/o.9-7-115, Kasba Bazar, Khammam.
6.K.Raghunandan S/o.K.Balaji, aged about 23 years,Occ: Student, R/o.9-7-115,Kasba Bazar, Khammam .....Respondents/Defts.

To,
Respondent No.1
Bathula Sashikala W/o. Pitchaiah, aged about 68 years, Occ: House wife, R/o.FlatNo.303,TaraMansion, H.No.1-4-69/303, Habsiguda, Hyd

Madam, Please take notice that the above I.A. is coming up for your appearance and counter if any on **19-12-2023 at 10.30** am before the Hon'ble 17th Senior Civil Judge, City Civil Court, Hyderabad and if you fail to appear the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
SD/
A. MURALIDHAR REDDY
ADVOCATE
#204, 3rd Floor, M.S. Arcade, Beside Chermas, Malakpet, Hyderabad-36. Cell: 9948349969

CHANGE OF NAME

I, **Peddoji Surya Prakash S/o, Peddoji Srinivas**, Resident of H.No. 12-11-1390/25, Boudha Nagar, Near Nagalah Hotel, Warasiguda, Secunderabad-500061. I am the natural father of Peddoji Aarvika. Peddoji Sadasya and Peddoji Aarvika are one and the same and belong to my daughter only. Now changed my daughter's name as **Peddoji Aarvika.**

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A. NO 137 OF 2022
IN
O.S NO. 345 OF 2022

Between:
K.Pramod & another ... Petitioner/Plaintiff

And

K.Nathanial & others ... Respondents / Defendants

TO
1. Malkapuram Rajamani W/o. Venkatesamy Aged about 47 Yrs. OCC: House wife R/o. H.No.4-3-54, Indira Colony, Sangareddy Town Mandal & District.
2. Deppu Manjula D/o. Laxmaiah Aged about 40Yrs, Occ: House wife R/o. H.No. 6-8-98, Shivaji Nagar, Sangareddy Town, Mandal & District.
3. Gangola Jyothi W/o. Ramchander Aged about 44 Yrs, OCC: House wife R/o. H.No.8-4-367/181, Vinayaka Rao Nagar, Borabanda, Hyderabad.
...Respondents/Defendants No.8 to 10

NOTICE

Take notice that Petitioners/plaintiffs filed the above suit for partition and separate against the respondents/defendants before the said Hon'ble I Addl. Junior civil Judge at Sangareddy in O.S. No. 345 of 2022 and also filed an I.A.No137 of 2022 in O.S.No.345/2022 the case is posted on : 29-12-2023 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
KHAJA ARSHADUDDIN
Advocate
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT AND SESSIONS JUDGE R.R.DISTRICT ,AT : L.B.NAGAR
I.A.No.153 OF 2022
In
O.S.No.884 OF 2011

Between:
Mohd. Naheem & 2 others All R/o Narsingi Village, Gandipet Mandal, R.R.Dist.
...Petitioners/ Defendants 7,8,9

AND

R2. Smt. Chunnu Begum @Begum Pasha, W/o Mohd. Akbar Khan, Aged about 64 yrs, Occ:House wife, R/o.H.No.1-9-19/148, Back side E-Seva,Ram Nagar, Hyd
R3.Smt.Hussaini Begum, W/o.Ikramuddin, aged about 62 yrs.Occ: Housewife, R/o.Gangaram Village, Vikarabad Mandal, Ranga Reddy District.
R4. Smt.Choti Seguin, W/o.Md. Layak Ali, a/b.60 yrs, Occ: House wife, R/o.H.No.13-3-249/D, Bagh Mithe-Shah, Puranapul, JiyaGuda, Hyd-06.
R7. Mohammed Osman Ali,S/oLate Mohammed Gulam Rasool, a/b.58 yrs, Occ:Business R/o.H.No.5-18, NarsingiVillage Rajepdra Nagar Mandal,R.R.Dist
R8.Mohammed Mujaheed, S/o Mohd.Osman Ali, a/b. 27 years, Occ: Agriculture R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.District.
R9.Saira Begum,D/o Mohd.Osman Ali.a/b.28 yrs, Occ: Agriculture, R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.Dist
R11.Mohammed Arif, S/o Mohd. Chand Pasha,a/b.27 yrs, Occ: Student.R/o.H.No.5-18,Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.Dist
R12. Mohammed Ameer, S/o Mohd Chand Pasha, a/b.24 yrs, Occ: Student. R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R. District
R13. Mohammed Asif, S/o Mohd. Chand Pasha, a/b. 22 yrs, Occ: Student. R/o.H.No.5-18, Nars ingi Village, Rajendra Nagar Mandal, R.R.District
R14.Mohammed AqueelS/o.Mohd Chand Pasha, a/b.18 yrs, Occ: Student. R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R. District.
R15. Baby Farha, D/o Mohd.Chand Pasha, a/b.14 yrs, Occ: Student, Minor Rep. by her natural Guardian/Father Mohammed Chand Pasha, S/o Late Mohd. Gulam Rasool, a/b.56 yrs, Occ: Private Service,R/o.H.No.5-18, Narsingi, Village, Rajendranagar Mandal, R.R.Dist.
R16.M/s.Visista Estates Pvt.Ltd., Office at 8-3-903/F, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad. Rep.by its Managing Director, K.Siva Sankar Rao, S/o.Samudraiah, a/b: 54 years, R/o.H.No.8-3-903, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad & by itsJoint Managing Director.
R17.R.Venkateshwara Rao, S/o. Koteshwara Rao, a/b. 49 yrs, Occ: Joint Managing Dire ctor of M/s. Visista Estates Pvt. Ltd R/o.H.No. 8-3-903/F,Nagarjuna Nagar Colony,Ameerpet,Hyd-73.
R20.Smt.Y.Geeta Mohan, W/o Col. Y.V.K.Mohan,a/b. 45 yrs, Occ: House Wife,R/o.H.No.1-4-879/62/ B Gandhi Nagar,Hyd-80.
R21.Smt.B.Vijayalakshmi, W/o. B.Raja Sekhar, a/b.38 yrs, Occ : House Wife, R/.H.No1-4-879/62/B, Gandhi Nagar, Hyderabad.
R22.Smt.B.Shyamala, W/o B.Ravi Kumar,a/b.38 yrs,Occ:House wife,R/.H.No.1-4-879/62/B, Gandhi Nagar, Hyderabad.
R23.Smt.T.Jyothi,W/o T.Sairam Kiran,a/b.30 yrs, Occ: Service.R/o H.No.1-4-879/62/B,Gandhi Nagar Hyd
R24.Smt.R.Akhilandarnma, W/o. R.Ramaiah, a/b: 70 yrs,Occ:House Wife,R/o.H.No.1-4-879/62/B, Gandhi Nagar, Hyd-80
R25.P.Sarada, W/o P.Srinivas Rao, a/b.37 yrs, Occ: House wife, R/o. Plot No.7, Flat No.12, Reliance Manor, Road No.12, Banjara Hills, Hyderabad
26.Smt.N.Uma, W/o.N.Narendra, a/b.36 yrs, Occ:Service R/o.C/o. N.Jhansi Lakshmi, H.No.8-3-318/11/36, Jaya Prakash Nagar Colony, Srinagar Colony, Hyd-73.
.....Responden

Please take notice that petitioner Naheem & others has filed petition of I.A.No. 153 of 2022 in OS No. 884 of 2011 the notices sent to you were not served. Hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on **20-12-2023.**

//BY ORDER OF THE COURT//
D.SHARAT CHANDER, Advocate,
Flat No.101, Sai Sannidhi Apts, Lane No. 44C, Phanigiri Colony, Kothapet, RR. Dist
Cell:9573159730,
Council for Petitioner

PUBLIC NOTICE

Notice is hereby given to the General Public and Common People, that the "Original Sale Deed" document bearing no: 964 of 2001 dated 06.02.2001 at SRO Medchal and "Original Cancellation Deed" document bearing no: 5818 of 2002 dated 20.07.2002 at SRO Medchal, which are executed in the name B. Prijatha Pushpamma and Emmadi Narayanamma, have has been reported Lost / Misplaced and an application field in SRO and obtained Certified Copies.
If any person/s who find the said documents' should intimate to the undersigned and requesting to return the said documents to us with 07 days from the date of this notice.

P. Bharath Kumar
ASK Associates & Advocates,
R/o: Flat G3, Ushodaya Colony, GRR Road, Jeedimetla, Hyderabad - 55.
+91 77802 69368

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE- CUM-ASSISTANT SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM.
O.S.No.164 of 2022

Between :-
Mr.Adimulla (Ausula) Shivakrishna .....Plaintiff

AND

Sri Avusali Ravi Kumar and others .....Defendants

To,
Sri Vajini Narahari, S/o.Parvathalu, Aged 45 years, Occ: Agriculture R/o Dubbacherla(V), Maheswaram (M), R.R.Dist.
(DEFENDANT.No.28)

Please take Notice by the Defendant No.28 in the above Partition Suit, as such this court order public notice on **05-12-2023** to the Defendant. No.28 for his appearance in the court by personnel or through advocate & case is posted to **04-01-2024 at 10.30A.M.**

(BY THE ORDER OF COURT)
Sd/-
B.SREENATH
ADVOCATE
Office: Flat No.103, H.No.16-2-836/53, Sree Virinchi Apartment, L.I.C.Colony, Saidabad, Hyd-59
(M).9246151647,7660044255

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT AND SESSIONS JUDGE R.R.DISTRICT AT : L.B.NAGAR
I.A.No.154 OF 2022
In
O.S.No.884 OF 2011

Between:
Mohd. Naheem & 2 others All R/o Narsingi Village, Gandipet Mandal, R.R.Dist.
...Petitioners/ Defendants 7,8,9

AND

R3.Smt.Hussaini Begum, W/o.Ikramuddin, aged about 62 yrs.Occ: Housewife, R/o.Gangaram Village, Vikarabad Mandal, R R. District.
R4.Smt.Choti Seguin, W/o.Md. Layak Ali, a/b.60 yrs, Occ: House wife, R/o.H.No.13-3-249/D, Bagh Mithe-Shah, Puranapul, JiyaGuda, Hyd-06.
R7.Mohammed Osman Ali,S/oLate Mohammed Gulam Rasool, a/b.58 yrs, Occ:Business R/o.H.No.5-18, NarsingiVillage Rajepdra Nagar Mandal,R.R.Dist
R8.Mohammed Mujaheed, S/o Mohd.Osman Ali, a/b. 27 years, Occ: Agriculture R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.District.
R9.Saira Begum,D/o Mohd.Osman Ali.a/b.28 yrs, Occ: Agriculture, R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.Dist
R11.Mohammed Arif, S/o Mohd. Chand Pasha,a/b.27 yrs, Occ: Student.R/o.H.No.5-18,Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.Dist
R12.Mohammed Ameer, S/o Mohd Chand Pasha, a/b.24 yrs, Occ: Student. R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R.District
R13.Mohammed Asif, S/o Mohd. Chand Pasha, a/b. 22 yrs, Occ: Student. R/o.H.No.5-18, Nars ingi Village, Rajendra Nagar Mandal, R.R.District
R14.Mohammed AqueelS/o.Mohd Chand Pasha, a/b.18 yrs, Occ: Student. R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R. District.
R15.Baby Farha, D/o Mohd.Chand Pasha, a/b.14 yrs, Occ: Student, Minor Rep. by her natural Guardian/Father Mohammed Chand Pasha, S/o Late Mohd. Gulam Rasool, a/b.56 yrs, Occ: Private Service,R/o.H.No.5-18, Narsingi, Village, Rajendranagar Mandal, R.R.Dist.
R16.M/s.Visista Estates Pvt.Ltd., Office at 8-3-903/F, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad. Rep.by its Managing Director, K.Siva Sankar Rao, S/o.Samudraiah, a/b: 54 years, R/o.H.No.8-3-903, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad & by itsJoint Managing Director.
R17.R.Venkateshwara Rao, S/o. Koteshwara Rao, a/b. 49 yrs, Occ: Joint Managing Dire ctor of M/s. Visista Estates Pvt. Ltd R/o.H.No. 8-3-903/F,Nagarjuna Nagar Colony,Ameerpet,Hyd-73.
R20.Smt.Y.Geeta Mohan, W/o Col. Y.V.K.Mohan,a/b. 45 yrs, Occ: House Wife,R/o.H.No.1-4-879/62/ B Gandhi Nagar,Hyd-80.
R21.Smt.B.Vijayalakshmi, W/o. B.Raja Sekhar, a/b.38 yrs, Occ : House Wife, R/.H.No1-4-879/62/B, Gandhi Nagar, Hyderabad.
R22.Smt.B.Shyamala, W/o B.Ravi Kumar,a/b.38 yrs,Occ:House wife,R/.H.No.1-4-879/62/B, Gandhi Nagar, Hyderabad.
R23.Smt.T.Jyothi, W/o T.Sairam Kiran,a/b.30 yrs, Occ: Service. R/o H.No.1-4-879/62/B, Gandhi Nagar, Hyderabad.
R24.Smt.R.Akhilandamma, W/o. R.Ramaiah, a/b: 70 yrs,Occ:House Wife,R/o.H.No.1-4-879/62/B, Gandhi Nagar, Hyd-80
R25.P.Sarada, W/o P.Srinivas Rao, a/b.37 yrs, Occ: House wife, R/o. Plot No.7, Flat No.12, Reliance Manor, Road No.12, Banjara Hills, Hyderabad
26.Smt.N.Uma, W/o.N.Narendra, a/b.36 yrs, Occ:Service R/o.C/o. N.Jhansi Lakshmi, H.No.8-3-318/11/36, Jaya Prakash Nagar Colony, Srinagar Colony, Hyd-73.
.....Respondents

Please take notice that petitioner Naheem & 2 others has filed petition of I.A.No. 154 of 2022 in OS No. 884 of 2011 the notices sent to you were not served. Hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on **20-12-2023.**

//BY ORDER OF THE COURT//
D.SHARAT CHANDER, Advocate,
Flat No.101, Sai Sannidhi Apts, Lane No. 44C, Phanigiri Colony, Kothapet, RR. Dist
Cell:9573159730,
Council for Petitioner

యశోద ఆస్పత్రి వద్ద

మహిళా కార్యకర్తల ఆందోళన

- కేసీఆర్‌ను మేము చూడాల్సిందే..
- సిద్దిపేట్ నుంచి వచ్చాం చూసేదాకా వెళ్లేది లేదు అంటూ యశోద ఆస్పత్రి వద్ద ధర్నాకు దిగిన సిద్దిపేట వాసులు
- వీడియో సందేశం పంపిన కేసీఆర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

యశోదా ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మాజీ సీఎం కేసీఆర్‌ను చూసేందుకు తమను లోపలికి అనుమతించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. సిద్దిపేట్ నుంచి వచ్చాం కేసీఆర్‌ను చూసేదాకా వెళ్లేది లేదు అంటూ నినాదాలు చేశారు. దాంతో అక్కడ కాస్త ఉద్రిక్తత నెలకొంది. అయితే కేసీఆర్ ఓ వీడియో సందేశం ద్వారా అభిమానులు ఎవరూ ఆస్పత్రి వద్దకు రావద్దని, ఇతర రోగులకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు.

రైతుబంధు నిధులను నిష్ప్రయోజనం కానివ్వకండి

- లబ్ధిదారుల పునః సమీక్ష తర్వాతే నిధులను విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ విజ్ఞప్తి..

నవతెలంగాణ-సిటీబ్యూరో

రైతు బంధు నిధులను లబ్దిదారుల పునః సమీక్ష తర్వాతే విడుదల చేసి ప్రజాధనాన్ని నిష్ప్రయోజనం కాకుండా కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ విజ్ఞప్తి చేశారు..గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన లొసుగుల పథకాల పట్ల ఆగ్రహంతోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, రైతుబంధును యధావిధిగా కాకుండా చిన్న, సన్న కారు రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగుచేయని బీడు భూములకు , గుట్టలకు, పుట్టలకు, భూస్వాములకు లబ్ధి చేకూర్చేలా రూపొందించిన రైతుబంధు అమలు విధానాలను ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూములకు పరిమితం చేయాలని సూచించారు. సాగులో లేని భూములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్న భూములకు రైతుబంధు నిలిపివేయాలని దాసు సురేష్ కోరారు.పంట పెట్టుబడి సాయం అర్హులైన రైతులకు దక్కితేనే రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి పెరగడంతో బాటు నిజమైన రైతు సుభిక్షంగా ఉండే అవకాశం ఉంటుందనీ . అప్పుడే రైతుబంధు అసలు ఉద్దేశం నెరవేరుతుందని పేర్కొన్నారు. రైతుబంధును ఐదు ఎకరాల లోపు పరిమితం చేస్తే కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఎకరానికి 15 వేల రూపాయల పెట్టుబడి సాయం అవలీలగా అదనపు నిధుల అవసరం లేకుండా సులువుగా అమలు చేసే అవకాశం ఉంటుందని సూచించారు.

అంధుల విద్యార్థులకు జూడో పోటీల్లో బంగారు పతకాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్‌లో గతవారం జరిగిన నేషనల్ పారాజూడో అంధుల కాంపిటిషన్‌లో నగరంలోని దారుషిఫా అంధుల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈమేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థుల కోచ్ ఎం.ఏ అజీజ్, పతకాలు సాధించిన విద్యార్థులు హైదర్(8వ తరగతి), రిజ్వాన్, అబ్దుల్లాను(5వ తరగతి)లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, అంజుమ్, ఉపాధ్యాయులు జావేద్, అంజాద్, రవీందర్ రెడ్డి, పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వివిధ రంగాలకు సంబంధించి కోచింగ్‌తో పాటు హాస్టల్స్ సదుపాయాలు, కంప్యూటర్ ల్యాబ్స్ వంటివి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడు మల్లు రవికి 'గాంధీజీ స్ఫూర్తి'

నవతెలంగాణ-కల్చరల్

శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ సీల్ వెల్ కార్పొరేషన్ నిర్వహణలో మంగళవారం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, పార్లమెంట్ పూర్వ సభ్యుడు మల్లు రవి గాంధీజీ స్ఫూర్తిపురస్కారం బహుకరిస్తున్నట్లు ఆమని, బండారు సుబ్బారావు పత్రికా విలేకరులకు తెలిపారు ముఖ్య అతిథిగా సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొనగా జగదీష్ యలమంచిలి,వై విజయ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కొలేటి దామోదర్, కళా రఫీ తాటికొండ పట్టాభి తదితరులు అతిధులుగా పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆమని సుభాష్ సురేష్, రాజన్ స్వర కల్యాణి, కార్తికేయ, అరుణ రామ్ లచే ఘంటసాల బాలసుబ్రహ్మణ్యంల పాటల విభావరి వుంటుంది

ప్రజా సమస్యలను పరిష్కరించండి

- కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ వర్కింగ్ అధ్యక్షుడు మట్టే ప్రసన్న కుమార్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలనగర్ డివిజన్ పరిధిలోని సీబీఆర్ నగర్‌లో డ్రయినేజ్ మెయిన్ వాల్ బిల్లలు నిర్లక్ష్యంగా రోడ్డు మధ్యలో వదిలేసి హెచ్ఎండబ్ల్యూ, జీహెచ్ఎంసీ సిబ్బంది స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాన్ హోల్స్ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నా పాడైన వాటిని బాగుపరచడంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని తెలిపారు. వీధి చిన్నదవడంతో అటుగా వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విరిగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ బిల్లలను తొలగించి కొత్త బిల్లలు వేయాలని డిమాండ్ చేశారు.

సీ.ఆర్. బహుముఖ ప్రజ్ఞాశాలి



నవతెలంగాణ-కల్చరల్

సీ.అర్ గా పిలువబడే కట్టమంచలి రామలింగారెడ్డి భాషా శాస్త్రవేత్తగా కవిగా విమర్శ కునిగా రాజకీయవేత్తగా పలు రంగాలలో ప్రజ్ఞా శాలి అని రాష్ట్ర పర్యటక అభివృధి సంస్థ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో దశాబ్ది పూర్వ మహనీయులు యాదిలో కార్యక్రమ పరంపరలో భాగంగా కట్టమంచలి రామలింగారెడ్డి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీనివాస్ గుప్త పాల్గొని మాట్లాడుతూ రామలింగారెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయ స్టపకులలో ఒకరని ఆయన అదే విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు గా సుదీర్ఘ కాలం పని చేసి దేశ విద్యా విధానం రూప కల్పన లో పాలు పంచుకొన్నారు అని గుర్తు చేశారు. సహితీకిరణం మాస పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ రామలింగారెడ్డి రచించిన ముసలమ్మ మరణం ఖండ కావ్యం నాటి సమాజపు పోకడకు అద్దం అని వివ రించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై కథక్ అంజి బాబు పాల్గొనగా గాన సభ పాలక మండలి సభ్యుడు బండి శ్రీనివాస్ ద్రావిడ వందన సమర్పణ చేశారు

కనకదుర్గ ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం


నవతెలంగాణ-కంటోన్మెంట్



బోయిన్‌పల్లి అంజయ్యనగర్ రీటైల్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలోని కనక దుర్గమ్మ ఆలయంలో మంగళవారం మార్కెట్ చైర్మెన్ మక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యప్పస్వాములకు ప్రత్యేకంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .అలాగే కార్యక్రమానికి బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగయ్య కూడా. విచ్చేయడం తో నిర్వాహకుడు రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ నాగయ్యతో ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ దండవుల రమేష్, జనరల్ సెక్రెటరీ నిమ్మకాయల నర్సింగ్ రావు, అయ్యప్ప గురు స్వామి నర్సింగ్ రావు, దండుగుల సందీప్, డి నరసింగరావు తదితరులు హాజరయ్యారు.

బొగ్గు ఉత్పత్తిని త్వరగా తగ్గించండి

కాప్-28 సూచన



దుబాయ్ : నిరంతరాయంగా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని త్వరితగతిన తగ్గించాలని వాతావరణ మార్పులపై ఐరాస ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్‌లో భాగస్వాములుగా ఉన్న దేశాల 28వ సదస్సు (కాప్28) సూచించింది. బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిపై పరిమితులు విధించాలని కోరింది. బొగ్గు వినియోగంపై కఠిన వైఖరి తీసుకున్న కాప్28 చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాల ఉత్పత్తి, వినియోగంపై మాత్రం మెతక వైఖరి అవలంబించింది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గమనాలను వేగవంతంగా తగ్గించాల్సిన అవసరం ఉన్నదని సదస్సు ఓ తీర్మానంలో నొక్కి చెప్పింది. ఇందుకోసం చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. 2050 నాటికి లేదా ఆ లోపే శిలాజ ఇంధనాల ఉత్పత్తి, వినియోగాన్ని క్రమేపీ తగ్గించుకోవాలని సదస్సు కోరింది. కాప్28 సదస్సు సంపన్న, వర్ధమాన దేశాల విషయంలో పరస్పర విరుద్ధంగా వ్యవహరిస్తోందని నిపుణులు విమర్శించారు. ఓ వైపు శిలాజ ఇంధనాల వాడకాన్ని క్రమేపీ తగ్గించుకోవాలని చెబుతూ మరోవైపు బొగ్గు వినియోగాన్ని వేగవంతంగా తగ్గించాలని సూచిస్తోందని చెప్పారు. కాగా దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే దేనినీ తాము అంగీకరించబోమని సదస్సుకు హాజరైన భారత ప్రతినిధులు స్పష్టం చేశారు. ఉద్గమనాల తగ్గింపునకు శాయశక్తులా కృషి చేస్తున్నామని, లక్ష్యాలను చేరుకునే దారిలోనే పయనిస్తున్నామని తెలిపారు.

ఢిల్లీలో అత్యంత కనిష్టానికి ఉష్ణోగ్రతలు..

న్యూఢిల్లీ : ఢిల్లీలో ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోయాయి. గత రెండు రోజులుగా సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం ఉదయం కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే రెండు డిగ్రీలు తక్కువగా 6.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఉదయం 8.30 గంటల సమయంలో తేమస్థాయి 100శాతంగా నమోదైందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత (6.5 డిగ్రీల సెల్సియస్) సోమవారం నమోదైంది. ఇది సాధారణ ఉష్ణోగ్రత కన్నా మూడు పాయింట్లు తక్కువగా ఉంది. ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రత కూడా కావడం గమనార్హం. ఈ ఏడాది డిసెంబర్ మొదటి పది రోజులలో సగటు గాలి నాణ్యత సూచిక 321.10 గా ఉంది, ఇది గత ఆరేళ్లలో కనిష్టంగా ఉంది. 2020 సంవత్సరంలో, డిసెంబర్ మొదటి పది రోజులలో సగటు గాలి నాణ్యత సూచిక అత్యధికంగా 368.10గా ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం, ఢిల్లీ సగటు గాలి నాణ్యత సూచిక సోమవారం 317 గా నమోదై వెరీ పూర్ కేటగిరీలో ఉంది.

జెడ్‌పిఎంలోకి సిఎడిసి చైర్మన్

ఐదురుగు బిజెపి సభ్యులు కూడా..

ఐజ్వాల్ : మిజోరంలోని చక్మా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (సిఎడిసి) చైర్మన్ కాలీ కుమార్ టోంగ్‌చాంగ్యా తాజాగా జోరం పీపుల్స్ మూమెంట్ (జెడ్‌పిఎం)లోకి చేరారు. మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్) సభ్యుడైన చైర్మన్ కాలీ కుమార్ టోంగ్‌చాంగ్యాతో పాటు మరో ఐదుగురు బిజెపి సభ్యులు కూడా జెడ్‌పిఎంలోకి చేరారు. కాంగ్రెస్‌కు చెందిన కొంతమంది సిఎడిసి సభ్యులు కూడా జెడ్‌పిఎంలోకి చేరుతారనే వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమయితే జెడ్‌పిఎం నేతృత్వంలోనే సిఎడిసి కౌన్సిల్ ఏర్పాటు కానుంది. ఇటీవల జరిగిన మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జెడ్‌పిఎం రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయ తెలిసిందే. కాగా, ఈ సిఎడిసి అనేది 1972లో మిజోరంలో నివసించే చక్మా గిరిజనలు కోసం ఏర్పాటు చేసిన అటానమస్ కౌన్సిల్. ఈ కౌన్సిల్‌లో 20 మంది ఎన్నుకోబడిన సభ్యులు ఉంటారు. మరో నలుగురు నామినేటెడ్ సభ్యులు ఉంటారు. ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్ నుంచి అత్యధికంగా 10 మంది సభ్యులు ఎన్నికయ్యారు. బిజెపికి ఐదు, కాంగ్రెస్‌కు ఒక్క స్థానం లభించింది.

ఏఐపీఎంఏ 12వ ఎడిషన్ ప్లాస్టివిజన్ ఇండియా 2023 ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్



గత మూడు దశాబ్దాలుగా 11 ఎడిషన్‌లను నిర్వహించి అద్భుత విజయం సాధించిన ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మరోసారి 'ప్లాస్టివిజన్ ఇండియా 2023ఃతో మరింత ముందుకెళ్తోంది. ఈ ఐదు రోజుల ఈవెంట్ వ్యవధిలో సందర్శకుల సంఖ్యలో, అందించే వ్యాపారంలో మునుపటి రికార్డులన్నింటినీ బ ద్దలు కొట్టాలని భావిస్తోంది. ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో 2023 డిసెంబర్ 7 నుండి 11 మధ్య నిర్వహించబడుతోంది, 'ప్లాస్టివిజన్ ఇండియా 2023ః అనేది భారతదేశపు అతిపెద్ద ప్లాస్టిక్స్ ట్రేడ్ ఎగ్జిబిషన్ యొక్క 12వ ఎడిషన్, ఇది తయారీదారులు, కొనుగోలుదారులు, విక్రేతలు, తుది వినియోగదారుల కోసం అసాధారణమైన వ్యాపార, నెట్‌వర్కింగ్, ఆలోచన భాగస్వామ్య అవకాశాలను అన్‌లాక్ చేయడానికి ఉద్దేశించబడింది. 1,25,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఎగ్జిబిట్ ప్రాంతంతో, 'ప్లాస్టివిజన్ ఇండియా 2023 విస్తృత శ్రేణి ప్లాస్టిక్ ఉత్పత్తు లు, ప్లాస్టిక్ పదార్థాలు, యంత్రాలు, అచ్చులు, సాంకేతికతలను ప్రదర్శించింది. ఇవి నేడు ప్రపంచ ప్లాస్టిక్ పరిశ్రమలో విప్లవా త్మక మార్పులు తెస్తున్నాయి. జర్మనీ, మలేషియా, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాల నుంచే కాకుండా రిలయన్స్, హెచ్‌పి సిఎల్, ఐఒసిఎల్, జెఎస్‌డబ్ల్యు గ్రూప్ వంటి పెద్ద భారతీయ సంస్థలు కూడా ఈ ఈవెంట్ లో పాల్గొంటున్నాయి

ఎంజి మోటార్ ఇండియా డిసెంబర్ పండుగ ఆఫర్లు

నవతెలంగాణ-హైదరాబాద్

ఎంజి మోటార్ అనేది ఒక పెద్ద ఆటోమొబైల్ బ్రాండ్. ఇది 100- సంవత్సరాల చరిత్రని కలిగి ఉంది. అది భారతదేశంలో డిసెంబర్ ఫెస్టో భాగంగా తన మొత్తం ఉత్పత్తి వరుసలో ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలను ప్రకటించింది. ఎంజి డిసెంబర్ ఫెస్ట్ బ్రాండ్ రిచ్ ఆటోమోటివ్ గౌరవాన్ని జరుపుకుంటుంది, దానితో పాటు కార్ల ఔత్సాహికులు దాని విభిన్న ఉత్పత్తుల శ్రేణిలో నాణ్యత, ఆవిష్కరణ, సాంకేతికత పట్ల ఎంజి నిబద్ధతను అనుభవించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. స్టైలిష్ ఎంజి ఆస్టర్లో 1,00,000 రూపాయల వరకు లాభాలు, 50,000 రూపాయల మార్పిడి లాభం ఉంటాయి. ఇది మెరుగైన ఏఐ ఫీచర్స్ని అందించే వాహనమిది. ఎంజి ప్రీమియం ఎస్‌యువి మెరుగైన గ్లోస్టర్ రూ.1,00,000 వరకు లాభాలను, రూ.50,000 వరకు మార్పిడి లాభాలను అందిస్తుంది.

అరుదైన గర్భాశయ ఫైబ్రాయిడ్ చికిత్స విజయవంతం

నవతెలంగాణ-హైదరాబాద్



ఆరు నెలలుగా దీర్ఘకాలిక పొత్తికడుపు సమస్యతో బాధపడుతున్న 44 ఏళ్ల మహిళకు విజయవంతంగా చికిత్స చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ సాధించింది. రోగనిర్ధారణ పరీక్షలలో ఈ మహిళకు 32-20 సెం.మీ కొలత గల గర్భాశయ ఫైబ్రాయిడ్ వున్నట్లుగా నిర్ధారణ అయింది. ఇది రోగి జీవన నాణ్యతపై గణనీయంగా ప్రభావితం చూపింది. సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్లోని ప్రసూతి, గైనకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ సుచిత్రా రొయ్యూరు మార్గదర్శకత్వంలో, రోగి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. టోటల్ లాపరోస్కోపిక్ హిస్టెరెక్టమీ నష్టాలు, ప్రయోజనాలు కూడా వివరించారు. డాక్టర్ సుచిత్రా రొయ్యూరు మాట్లాడుతూ వ్యక్తిగతీకరించిన కౌన్సెలింగ్, అధునాతన శస్త్రచికిత్స జోక్యంతో కూడిన సహకార ప్రయత్నం కారణంగానే చికిత్స సాధ్యమైందని చెప్పారు.

అక్రమ వలసదారుల డేటా సేకరించలేం

సుప్రీం కోర్టు ముందు కేంద్రం వివరణ

న్యూఢిల్లీ : దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వలసదారుల డేటాను సేకరించడం సాధ్యం కాదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఏ రాజ్యాంగ చెల్లుబాటుపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతుంది. కేసు విచారణ సందర్భంగా కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ సెక్షన్ సిటిజన్‌షిప్ యాక్ట్‌లోని అసోంకు చెందింది. అయితే, యాక్ట్ ప్రకారం.. 17,861 మందికి పౌరసత్వం ఇచ్చినట్టు కేంద్రం కోర్టుకు తెలిపింది. ఫారినర్స్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు 1966-1971 మధ్య కాలంలో 32,381 మంది విదేశీయులుగా గుర్తించినట్టు పేర్కొంది.

అసోంలో 1966 జనవరి 1 నుంచి 1971 మార్చి 25 వరకు ఎంతమంది బంగ్లాదేశ్ పౌరులకు భారత పౌరసత్వం ఇచ్చారని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని 'సుప్రీం' ప్రశ్నించడంతో పాటు డేటాను కోరింది. అలాగే అక్రమ చొరబాట్లను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నది. దీనిపై కేంద్రం స్పందిస్తూ ఎలాంటి ఎలాంటి పత్రాలు లేకుండా రహస్యంగా దేశంలోకి వలసదారులు అక్రమంగా ప్రవేశిస్తున్నారని పేర్కొంది. అక్రమ వలసదారులను గుర్తించడం, వారిని నిర్బంధించడం, తిరిగి వారి దేశాలకు పంపించడం సంక్లిష్టమైన ప్రక్రియ అని పేర్కొంది.

అలాంటి పరిస్థితిలో దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న అక్రమ వలసదారుల గురించి డేటాను సేకరించడం సాధ్యం కాదని తెలిపింది. 2017 నుంచి 2022 మధ్య కాలంలో 14,346 మంది విదేశీయులను తిరిగి వారి దేశాలకు పంపినట్టు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం, అసోంలో వంద ఫారినర్స్ ట్రిబ్యునల్స్ పని చేస్తున్నాయని, 31 అక్టోబర్ 2023 వరకు 3.34 లక్షల కేసులు పరిష్కారమయ్యాయని తెలిపింది. ఫారినర్స్ ట్రిబ్యునల్ ఆదేశాలకు సంబంధించిన 8,461 కేసులు గౌహతి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా అసోంలో చొరబాట్లను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సరిహద్దుల్లో చొరబాట్లను నిరోధించేందుకు ఫెన్సింగ్ వేస్తున్నట్టు వివరించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో

సోషల్ మీడియా ప్రకటనలపై బీజేపీ భారీ ఖర్చు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రకటనలపై బీజేపీ భారీగా ఖర్చు చేసింది. ఇటీవలే ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ సోషల్ మీడియా ప్రకటనల కోసం కాంగ్రెస్ కంటే అధికంగా ఖర్చు చేసిందని లోక్‌నీతి- సెంటర్ ఫర్ ది స్టడీ సొసైటీస్ పేర్కొంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఖర్చు చేసిన డబ్బుపై అధ్యయనం చేసింది. రెండు పార్టీల అధికారిక రాష్ట్ర ఖాతాలలో తేడా స్పష్టంగా కనిపించింది.(వ్యక్తిగతంగా నాయకుల ఖాతాలను, పార్టీ కంటెంట్‌ను పోస్ట్ చేసే ఇతర అనధికారిక ఖాతాలను లెక్కించలేదు). మధ్యప్రదేశ్‌లో రెండు పార్టీల మధ్య ఖర్చులో అతి చిన్న తేడా కనిపించింది. 'ఎంపీలో ఎన్నికలకు ముందు 90 రోజులలో, బీజేపీ చేసిన ఖర్చు కాంగ్రెస్ కంటే ఎక్కువ' అని ది హిందూలో ప్రచురించిన కథనంలో పేర్కొంది. రాష్ట్రంలో బీజేపీ రూ.94 లక్షలు ఖర్చు చేయగా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యాడ్స్‌లో కాంగ్రెస్ రూ.92 లక్షలు ఖర్చు చేసింది. అయితే, ఇవి రాజకీయ ప్రకటనలుగా వర్గీకరించగల కంటెంట్‌ను పోస్ట్ చేసే ఖాతాలు మాత్రమే కాదు. అలాంటి టాప్ టెన్ ఖాతాలు కలిపి మధ్యప్రదేశ్‌లో రూ.1.1 కోట్లు ఖర్చు చేసినట్టు అధ్యయనం పేర్కొంది.ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలకు ముందు 90 రోజులలో బీజేపీ అధికారిక ఖాతా రూ.79.7 లక్షలు ఖర్చు చేయగా, కాంగ్రెస్ రూ.4.7 లక్షలు ఖర్చు చేసింది. రాజస్థాన్‌లో ఎన్నికలకు 90 రోజుల ముందు బీజేపీ రూ.94 లక్షలు, కాంగ్రెస్ రూ.2.18 లక్షలు ఖర్చు చేశాయి. నెగెటివ్ అండర్ టోన్‌లతో కూడిన ప్రకటనల కోసం కాంగ్రెస్ కంటే బీజేపీ ఎక్కువ ఖర్చు చేసిందని అధ్యయనం స్పష్టం చేసింది.

నాడు పొంగిపోలేదు.. నేడు కుంగిపోము

- అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా బీఆర్ఎస్ మాత్రం ప్రజల పక్షమే
- మనకు పోరాటాలు కొత్త కాదు.. భవిష్యత్ మనదే
- ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా ఒక్క ఫోన్‌కాల్ చేయండి.. గంటలో మీ ముందు ఉంటా
- సంగారెడ్డి, జహీరాబాద్ కృతజ్ఞతా సభల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సంగారెడ్డి/ జహీరాబాద్

ఒకప్పుడు అధికారం ఉన్నదని పొంగిపోలేదు.. నేడు ప్రతిపక్షంలో ఉన్నామని కుంగిపోవట్లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మనకు పోరాటాలు కొత్తేమీ కాదని, భవిష్యత్ మనదేనని, ఎవరూ అధైర్య పడొద్దని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారు. సంగారెడ్డి, జహీరాబాద్‌ల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కృతజ్ఞతా సభలకు హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. సంగారెడ్డిలో టిక్కెట్ ఆశించిన పట్నం మాణిక్యం.. పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ తనకు టిక్కెట్ దక్కనప్పటికీ.. చింతా ప్రభాకర్ గెలుపే తన గెలుపులాగా కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కువేనని.. సంగారెడ్డి, జహీరాబాద్‌లలో అద్భుతమైన గెలుపును అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలో లేదని బాధపడొద్దని.. ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలని.. గంటలో వారి ముందు ఉంటానని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అందరికీ అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయామని.. ఎవ్వరూ అధైర్యపడొద్దని చెప్పారు. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా బీఆర్ఎస్ మాత్రం ప్రజల పక్షమే అని అన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని.. కేసీఆర్ సారథ్యంలో పదేండ్లలో చేసి చూపించామని చెప్పారు. దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఉండగా.. మనకు ఇబ్బందేమీ లేదంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎన్నో విజయాలను సాధించిందని.. అయితే మనకంటే మంచిగా అభివృద్ధి చేస్తారని నమ్మి కాంగ్రెసోళ్లకు ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. అంతేకాకుండా ఇందులో కొంత అసత్య ప్రచారం కూడా పైచేయి సాధించిందన్నారు. ఏది ఏమైనా కొత్త ప్రభుత్వానికి ఓ ఏడాది పాటు సమయం ఇద్దామని.. అప్పటికీ వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటానన్నారు. సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండా గెలుపు హరీశ్‌రావుకే అంకితం ఇస్తున్నట్టు చెప్పారు.

పౌరసత్వ చట్టం సెక్షన్ 6ఎ చెల్లుబాటుపై సుప్రీం తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : పౌరసత్వ చట్టం, 1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తున్న పిటిషన్లపై తీర్పును సుప్రీం కోర్టు మంగళవారం రిజర్వ్ చేసుకుంది. భారత్‌లోకి విదేశీయులు అక్రమంగా వలస రావడంపై కచ్చితమైన డేటాను అందించలేమని కేంద్ర హోం శాఖ కోర్టుకు తెలియచేసింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లోకి అనేకమంది విదేశీ జాతీయులు రహస్యంగా ప్రవేశించారని, అందువల్ల వారికి సంబంధించి కచ్చితమైన డేటాను అందించడం సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. 2017, 2022 మధ్య కాలంలో మొత్తంగా 14,346మంది విదేశీయులను దేశం నుండి బయటకు పంపించారు. వీసా ఉల్లంఘనలు, అక్రమ ప్రవేశాలు, అధిక కాలం వుండడం వంటి పలు కారణాలతో వారిని బలవంతంగా తరలించారు. 1966 జనవరి, 1971 మార్చి మధ్య కాలంలో అస్సాంలోకి ప్రవేశించిన 17,861మంది శరణార్ధులకు భారత పౌరసత్వం ఇచ్చారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల భారత్-బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు కంచెను పూర్తి చేయలేకపోయామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలియచేశారు. అలాగే కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలననుసరించి అక్రమ వలసదారులను ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో ప్రవేశించే వారిని అడ్డుకునేందుకు తీసుకున్న చర్యలను వివరించారు.

1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం నేపథ్యంలో మానవతా ప్రాతిపదికన సెక్షన్ 6ఎను రూపొందించారని, అంతేకానీ అక్రమ వలసవాదులకు ఒక క్షమాభిక్ష పథకంగా పెట్టలేదని వాదోపవాదాల సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. అయితే ఈ నిబంధనను దేశవ్యాప్తంగా లేదా బంగ్లాదేశ్‌తో సరిహద్దుల్లో వున్న అన్ని రాష్ట్రాలకు ఒకే తీరున వర్తింపచేయాలని పిటిషనర్లు కోరుతున్నారు. కేవలం అస్సాం ఒక్కదానికే వర్తింపచేయడానికి అనుమతి లేదన్నారు.

1971 మార్చి 24ను కటాఫ్ డేట్‌గా సెక్షన్ 6ఎ పేర్కొంటోంది. 1966 జనవరి 1 తర్వాత, 1971 మార్చి 25కి ముందు రాష్ట్రంలోకి ప్రవేశించిన వారిని విదేశీయులుగా ప్రకటిస్తూ, అయితే భారత పౌరులకు వుండే అన్ని హక్కులు, బాధ్యతలు వారికీ వుంటాయని పేర్కొంటోంది. అయితే పదేళ్లపాటు వారు ఓటు వేసే హక్కు లేదని పేర్కొంటోంది.

శిలాజ ఇంధనాలపై కనుచూపు మేరలో లేని ఒప్పందం !

కాప్ 28 సదస్సు చివరి రోజు వాడి వేడి చర్చలు

దుబాయ్ : కీలకమైన వాతావరణ చర్చలు మంగళవారం చివరి రోజుకు చేరాయి. అయితే కీలకమైన అంశాలపై దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ సదస్సు సాధించే ఫలితాలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ప్రమాదకరమైన గ్లోబల్ వార్మింగ్‌కు కారణమవుతున్న శిలాజ ఇంధనాల విషయంలో ఏం చేయాలనే అంశంపై ఒప్పందం కూడా సందిగ్ధంలో పడింది.

నవంబరు 30న ప్రారంభమైన ఈ సదస్సు దాదాపు రెండు వారాల పాటు సాగింది. వారాల తరబడి చర్చలు, ప్రసంగాలు, ప్రదర్శనలు సాగిన తర్వాత మంగళవారం మధ్యాహ్నానికి ముగియాల్సి వుంది. కానీ, బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను త్వరితగతిన తొలగించడంపై ఒక ఒప్పందం కోసం పట్టుబడుతున్న దేశాలకు సోమవారం విడుదల చేసిన ముసాయిదా ఒప్పందం ఆగ్రహం తెప్పించింది. న్యాయమైన, సక్రమమైన, సమానమైన రీతిలో శిలాజ ఇంధనాల వినిమయాన్ని, ఉత్పత్తిని తగ్గించాలని ఆ ముసాయిదా దేశాలను కోరుతోంది. అర్ధరహితమైన పత్రంగా ఆ ముసాయిదాను మార్షల్ దీవుల వాతావరణ రాయబారి టీనా స్టీగ్ వ్యాఖ్యానించారు. గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలన్న పారిస్ ఒప్పందం లక్ష్యాన్ని ఇది పరిష్కరించడం లేదని విమర్శించారు. ఇటువంటి చర్చల వల్ల ఎలాంటి న్యాయం జరగదని అన్నారు. ఈ వాతావరణ మార్పులు తమ దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నాయన్నారు.

మంగళవారం మధ్యాహ్నానికల్లా ఒక ఫలితం సాధించడం కష్టమని జర్మనీ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అవసరమైతే సదస్సు పొడిగించినా తమకు ఇబ్బంది లేదన్నారు. కాగా, పలువురు ప్రతినిధుల వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం సవరించిన ముసాయిదాను సదస్సులో ప్రవేశపెడతారని బంగ్లాదేశ్ రాయబారి సాబెర్ చౌదరి చెప్పారు. ఏ మేరకు మెరుగుపరిచారో చూడాల్సి వుందని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం తెల్లవారు జామున 2గంటల సమయంలో చర్చలు ముగిసిన అనంతరం ఆయన మాట్లాడారు. కాప్ సదస్సు తుది నిర్ణయాలను ఏకాభిప్రాయంతో తీసుకోవాల్సి వుంది. అయితే సౌదీ అరేబియా వంటి ప్రధాన చమురు ఉత్పత్తి దేశాల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతాయని, ముసాయిదాను నీరుగార్చే అవకాశం వుందని వాతావరణ కార్యకర్తలు భయపడుతున్నారు. శిలాజ ఇంధనాలను నిర్మూలించడానికి సంబంధించిన ఏ పద ప్రయోగాన్నైనా సరే అడ్డుకోవాల్సిందిగా ఒపెక్ హెడ్ సభ్యదేశాలకు గత వారం ఒక లేఖ రాశారు. అందరికోసం ఒప్పందమనేది వుండాలని సౌదీ అరేబియా పేర్కొంటోంది. శతాబ్దాల తరబడి శిలాజ ఇంధనాల నుండి లాభాలు పొందిన సంపన్న దేశాలు ఇప్పుడు ఇలా వాటిని తిరస్కరించడమన్నది వారికి న్యాయం కాదని కొన్ని వర్ధమాన దేశాలు పేర్కొంటున్నాయి. ముసాయిదా ప్రతిని చైనా, అమెరికా రెండూ వ్యతిరేకించాయి. కొన్ని కీలకమైన అంశాలపై వర్ధమాన దేశాల ఆందోళనలను పరిష్కరించడంలో ఈ ముసాయిదా విఫలమైందని చైనా పర్యావరణ మంత్రి ఝావో యింగ్‌మిన్ విమర్శించారు.

వియత్నాంలో చైనా అధ్యక్షుడు పర్యటన

హనోయ్ : చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మంగళవారం వియత్నాం చేరుకున్నారు. కొన్ని వారాల క్రితం అమెరికా, జపాన్‌లతో దౌత్య సంబంధాలను చైనా బలోపేతం చేసుకున్న నేపథ్యంలో తాజాగా వియత్నాంతో సంబంధాలను పటిష్టపరుచుకునేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది. ఈ పర్యటనలో భాగంగా వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి గుయెన్ ఫూ ట్రాంగ్, అధ్యక్షుడు వో వాన్ తుయాంగ్, ప్రధాని ఫామ్ మిన్హ్ చిన్హ్‌లతో జిన్‌పింగ్ సమావేశమవుతారని వియత్నాం విదేశాంగ శాఖ తెలిపింది.

చైనా దంపతులకు హనోయ్‌లో ఘన స్వాగతం లభించింది. ప్రధాని చిన్హ్ సాదరంగా స్వాగతం పలికారు. చైనా, వియత్నాం జాతీయులు ఇరు దేశాల పతాకాలను ప్రదర్శిస్తూ విమానాశ్రయం వద్ద గుమిగూడారు. చైనా గత 15ఏళ్లుగా వియత్నాంకు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. ఆగ్నేయాసియాలో భద్రత, ఆర్థిక వ్యవహారాల్లో వియత్నాం కీలక వ్యూహాత్మక పాత్ర పోషిస్తోంది. సైద్ధాంతికంగా వియత్నాం, చైనాకు సన్నిహితంగా వుంటుంది. కమ్యూనిస్టు పార్టీ పాలనలోని వియత్నాంకు చైనాతో బలమైన సంబంధాలే వున్నాయి. కానీ ఇటీవల మాసాల్లో వియత్నాం పశ్చిమ దేశాలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకుంటోంది. సెప్టెంబరులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వియత్నాంలో పర్యటించారు. నవంబరులో జపాన్, వియత్నాంలు ఆర్థిక, భద్రతా సంబంధాలను బలపరుచుకున్నాయి.

మోడీకి వ్యతిరేకంగా వ్యాసం

శివసేన ఎంపి సంజయ్ రౌత్‌పై దేశద్రోహం కేసు

ముంబయి : ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా ఒక ఆర్టికల్ రాసినందుకు శివసేన ఎంపి (రాజ్యసభ) సంజయ్ రౌత్‌పై దేశద్రోహం, ఇతర ఆరోపణలతో కేసు నమోదయింది. శివసేన అధికారిక పత్రిక సామ్నాలో రౌత్ ఈ నెల 10న వ్యాసం రాసారు. ఈ పత్రికకు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గానూ రౌత్ బాధ్యతల్లో ఉన్నారు. రౌత్ రాసిన వ్యాసంలో మోడీపై అభ్యంతరక వ్యాఖ్యలు ఉన్నాయని మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా బిజెపి కోర్డినేటర్ నితిన్ భుతడ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో జిల్లాలోని ఉమర్‌ఖేడ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. ఐపిసిలోని సెక్షన్ 124 (ఎ) (దేశద్రోహం), సెక్షన్ 153(ఎ), సెక్షన్ 505(2) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విచారణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

కాగా, తనపై కేసు నమోదు చేయడాన్ని బిజెపి సెన్సార్ షిప్‌గా సంజయ్ రౌత్ విమర్శించారు. 'ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా నిలబడ్డామని చెప్పుకునే హక్కు బిజెపికి లేదు. ఎందుకంటే ఈ పోరాటం అలాంటి ఎమెర్జెన్సీలకు వ్యతిరేకంగా జరుగుతుంది. సామ్నాలో నేను చేసిన విమర్శలు రాజకీయపరమైనవి' అని రౌత్ తెలిపారు.

నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష

అసమానత్వం ఉన్నంతకాలం పోరాటం తప్పదు

- చట్టసభల్లో ప్రజల గొంతుకనవుతా : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు
- ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరపున తాను గెలవాలని కోరుకున్నారని, వారి ఆకాంక్షే కొత్తగూడెంలో తన గెలుపని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని ఖమ్మంనగరంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ గార్డెన్స్‌లో ఆపార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో కూనంనేని మాట్లాడారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈ దుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు.


బొగ్గుగని ప్రాంతాల్లో కమ్యూనిస్టుల పోరాట ప్రాంతాల్లో ఘననీయమైన ఆధిక్యత లభించిందన్నారు. కాంగ్రెస్, సీపీఐ పొందికతతో సానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తు కుదుర్చుకునే విషయంలో కొంత తటపటాయించినా.. కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ అభిమానులు, శ్రేయోభిలాషులు చట్టసభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని, వారి ఆకాంక్షలకనుగుణంగానే ఫలితం వచ్చిందని తెలిపారు. సీపీఐ(ఎం) సైతం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్‌ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు.

ఓట్లు తగ్గినా భావజాలం పదిలమేనని, కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాల్లో ఓట్లతో పోల్చవద్దని సూచించారు. కమ్యూనిస్టులెప్పుడూ రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని, పదవుల కోసం, ఆర్థిక వ్యవహారాల కోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్య భావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యునిగా బాధ్యతయుతమైన వివక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని తెలిపారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఈ సందర్భంగా కూనంనేనిని పలువురు అభినందించారు. సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, వివిధ పార్టీల నేతలు, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పూలమాలు, శాలువాలతో సన్మానించారు.

ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్పాషా, పట్టణానికి చెందిన ప్రముఖులు డాక్టర్ సి. గోర్కీ, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్నికృష్ణారావు, వేజర్లసురేష్, నవీన్, పోట్ల మాధవరావు, గరికపాటి వెంకట్రావు, ఉప్పుల వెంకటరమణ, డాక్టర్ యలమంచలి రవీంద్రనాద్, డాక్టర్ బాగం కిషన్‌రావు, డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ సి.భారవి, ఎన్‌టీయూ నాయకులు సామినేని సురేష్, సీపీఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాలు, ఎస్‌కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి కేసులో నవాజ్ షరీఫ్ నిర్దోషి



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పిఎంఎల్-ఎన్) అధినేత, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను అల్ అజీజియా స్టీల్ మిల్ అవినీతి కేసులో నిర్దోషిగా మంగళవారం ఇస్లామాబాద్ హైకోర్టు ప్రకటించింది. దీంతో రాబోయే ఎన్నికల్లో పార్టీకి ఆయన నాయకత్వం వహించడానికి గల ప్రధాన చట్టపరమైన అడ్డంకి తొలగిపోయింది. 2001లో తన తండ్రి సౌదీ అరేబియాలో పెట్టిన స్టీల్ మిల్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టును ఒప్పించడంలో విఫలమవడంతో 2018 డిసెంబరులో షరీఫ్‌కు ఏడేళ్ళ జైలు శిక్ష పడింది. భారీగా జరిమానా కూడా విధించారు. విచారణ సందర్భంగా షరీఫ్ తరపు న్యాయవాది అంజాద్ పర్వేజ్ మాట్లాడుతూ, షరీఫ్‌కు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవన్నారు. ప్రాసిక్యూషన్ ఒక్క సాక్ష్యాన్ని కూడా ప్రవేశపెట్టలేకపోయిందన్నారు. అందువల్లే తన అమాయకత్వాన్ని నిరూపించుకోవాలంటూ బాధ్యతను తన క్లయింట్‌పై నెట్టారని అన్నారు. అవెన్‌ఫీల్డ్ కేసులో కూడా షరీఫ్ ఇప్పటికే నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ కేసులో కూడా ఆయనకు పదేళ్ల జైలు శిక్ష పడింది. ఫ్లాగ్‌షిప్ అవినీతి కేసులో కూడా ఆయనకు ఉపశమనం లభించింది. 2018లోనే ఆయన్ని కోర్టు అమాయకుడిగా ప్రకటించింది. అయితే, జాతీయ అకౌంటబిలిటీ బ్యూరో (ఎన్ఎబి) హైకోర్టులో ఆ తీర్పును సవాలు చేసింది.

మీ దగ్గరున్న సాక్ష్యాధారాలు ఏమిటి, ఏ ప్రాతిపదికన నిందితుడిని నిరూపించుకోవాల్సిందగా కోరుతున్నారో చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి ఎన్ఎబి ప్రాసిక్యూటర్‌ను కోరారు. అయితే దీనిపై తిరిగి విచారణకు ఆదేశిస్తూ ట్రయల్ కోర్టుకు కేసును బదిలీ చేయాలని ఎన్ఎబి కోరింది. అందుకు కోర్టు తిరస్కరించింది.